# భాగామతి

కథా నిలయం
5241
శ్రీకాకుళం

## 1

కర్నూలు జిల్లా వనపర్తి తాలూకాలో, టెక్నికల్ కోర్సు నేర్పుతారు. భాగామతి త్వరగా ఒడ్డునపడుదామని, ఆకోర్సులో సీటోస్తే వెంటనే చేరింది. ఆడపిల్ల కదేంచదువనీ, కమీషన్ తెచ్చుకోటం చాతకావద్దా అనీ అన్నారు బంధువులు. హయ్యర్ గ్రేడ్ ట్రైనింగ్ అయితే పంతులమ్మ ఉద్యోగం నిరపాయ కరమైందని సూచించారు బంధువులు.

యేం నిరపాయకరమైంది కాదత్తయ్యా గొడ్డుతో క బెత్తెడు అన్నట్టు జీతముంటుంది. ఇహపోషల్‌గా, యికనామిక ల్‌గా నేను అభివృద్ధిలోకి వచ్చే అవకాశముండదు. యెవడో మిడిల్‌క్లాసు వాడిని చెల్లెళ్లకు పెళ్లిచేయాల్సిన బాధ్యతవున్న వాడిని, తమ్ముళ్ళను పెద్దచదువులు చదివించాలని ఆశిస్తున్న వాడిని పెళ్లాడాల్సి వస్తుంది. రెండోపెళ్లి వాడిని చేసుకుంటే మొదటిపెళ్లాంముచ్చట్లన్నీ చెపుతాడట. అని నవ్వింది భాగా మతి. ఇదైతే లక్షలార్జించవచ్చు. సాంఘికంగా, ఆర్థికంగా స్తోమత సంపాయించవచ్చు. "అని మళ్లా నోటిమీద చేయ్యివేసు కుని నవ్వింది భాగామతి.

అక్కడున్న బంధువులూ అత్తయ్యాగూడా భాగామతి హాస్యానికి నవ్వారు.

"లక్షలార్జించినప్పుడు మమ్మల్ని మరిచిపోయే వే భాగా! అప్పుడెటువంటి మొగుడొస్తాడో చూడాలి". అని సరస మాడింది. అత్తయ్య.

## 2

కొళాయి నీరు రానిరోజున విశాల చాలా యిబ్బంది లెదుర్కోవాల్సి వస్తున్నది. ఇహ గొట్టపుబావి వేయించుకోవాలని తీర్మానించుకున్నది,

తవ్వించిన చోటల్లా నీళ్లు పడవమ్మాయ్! ఇపుడు గొట్టపుబావికి యిరవై రెండు వేలు తీసుకుంటున్నారు. నీరు పడకపోతే అడబ్బంతా వృధాయే. మా పక్కభాగంలో వారు వేయించుకున్నారా, ఆనీటిలో లవణా లెక్కువని, అవతలివీధికెళ్ళి, రోజూ బిందెడు నీళ్లు కొళాయినీళ్లు తెచ్చుకుంటున్నారు యెదురింటి సూరమ్మ పిన్ని నిరుత్సాహపరిచింది,

గొట్టపుబావి నీటితో జబ్బులువస్తున్నాయట మళ్లా అవి నయం చేసుకోటానికి మందులూ డాక్టరుఫీజులూ వదులుతాయి నీళ్లు పొదుపుగావాడుకోవాలి, నిలవచేసుకోవాలి. మరోరెండు బకెట్లు కొనుక్కుని, నింపుకుని ఉంచుకుంటే సరిపోలేదూ. గొట్టపుబావీ ఒక్కోసారి నీరివ్వదు. టాంకరువచ్చిపోయాల్సిందే అన్నది గంగా ధరమ్మ. అత్తయ్యా! అనిపిలవమంటుంది.

వరసెందుకండీ! మీ అబ్బాయిమీద కన్నే శారమకోరూ. బాగాసంపాయిస్తున్నాడు రెండు చేతులా అని సరసమాడింది విశాల పోనీ ఆవిధంగానే నన్నా కోడలువౌతావు. అని సరసానికే అన్నది! గంగాధరమ్మ.

మీరేదో సత్యకాలం మనిషిలాగా వున్నారు.

యెందుకనలా అంటావమ్మాయ్!

నన్ను తమబంధువనే చాలామంది ఒప్పుకోలేదు కోడలని అసలే ఒప్పుకోలేదు, శాస్త్రమూ, చట్టమూ, సంఘమూ, మతమూ యేవీ నాపక్షాన సాక్ష్యమివ్వరాలేదు. సా క్ష్య లూ లే రు, సాక్ష్యమూలేదు.

విన్నాలే విశాలా! యెందుకలాబేలలాగా అంటావో గూడా తెలుసు అసలలా యెందుకైందో కనిబెట్టలేదెన్నడూ? అని మార్దవంగా అడిగింది. కుతూహలం దయా మైత్రివెల్లడయాయి ఆమాటలో,

అదేచేయాలని చూస్తున్నా సరసాలాడుకుంటున్నప్పుడు కొన్ని పాయింట్సుగ్రహించా. అవికొండజాళ్లలాగాను, గులక రాళ్లలాగానూవున్నాయి ఓనాడు నీటివూటలాగా, నిజం తెల్లని నీరులాగాతన్నివస్తుంది ఇంతవరకు పెద్దకంకర రాళ్లవంటి వేమనగా, కలవారి బిడ్డను గాననీ, అందచందాలు లేవనీనూ. కాని అవి అసలైన నిజంగాదని గ్రహించా. యేప్రకరమూ బాంధవ్యం ఒప్పుకోనామెని ఆమెకుమారుడు చాలా ఔదార్యం గలది మాతల్లిగారు అంటాడు. జగన్మోహనంగా నవ్వుతాడు. ఆనవ్వువెనకే చాలాలోతువున్నదని అనుమానించా,

అది అక్షరాలా నిజం కోడలూ నేనలాటి నవ్వులు చాలా చూశాను. దొంగనవ్వు, విశాలంగా నవ్వుతూయెదుటి మనిషిని బానిసను చేయటం నిజందాచినవ్వుతూ పనిచేయించటం కొంతమంది నవ్వుతూనే గెలిచేస్తారు. పనిమనిషి వచ్చేసింది కోడలూ! నేబోతా ఒక్కక్షణం నిలవదు. బోవాల బోవాల అంటూవస్తుంది. నీకూపనివేళ అనిలేచింది గంగాధరమ్మ నోరు

మంచిదైతే పూరుమంచిడౌతుంది. సాక్షులెందుకూ, అనికొంగు దులుపుకుంటూ వెళ్ళింది.

## 3

యెదురుగానిలబడింది పరికొత్తమొహమైనా విశాల, అలాకూచోండి. అన్నది.

భాగామతి సంతోషించి కూచున్నది.

నమస్కారం నేనుచాలాసేపు మిట్రైం వాడుకోను నేను బోర్వెల్ వేసే టెక్నికల్కోర్స్ పాస్ అయాను మానాన్న అమ్మా హామీవుంటే గవర్నమెంట్ అప్పుయిచ్చారు. గొట్టపు బావి తవ్వే మెషీన్ కొనుక్కున్నాను అప్పుతీర్చేయాలి అందు కని నేనే కమీషన్ తెచ్చుకోవాలని ప్రియత్నిస్తున్నాను గవర్నమెంట్ గూడా కమీషన్ యిస్తారు కాని అడిగ్రివున్న వారింకావున్నారు సహాయానికి పనివారిని పెట్టుకున్నాను వారికి జీతాలివ్వాలి మీరు బోర్వెల్ వెయించుకుని, నీళ్ళయెద్దడి బాధ తగ్గించు కోవాలని చూస్తున్నారని విన్నాను మరొకరు మీతో సంప్రతించకముందు నేనేవచ్చాను అసలుపూటవున్నదా లేదా, నీరుపడుతుందా లేదా |చెప్పగలను మేడమ్ అంతా పర్ఫెక్ట్గా చేసిగొట్టాలువేసి, మీటాంక్లోకి నీరు యెక్కించేవరకు, మీ ఒక్కరి సంగతేచూస్తాను అనిచెప్తూ చిన్నబుట్టపక్కగావుంచి నది అందుకుని యెదురుగా బల్లమీదుంచింది భాగామతి పళ్లూ పూలూ [ ఫ్రెష్గావున్నాయి.శాంతంగావిన్నది విశాల

తీసుకోండి మేడమ్, భాగామతి అన్నది యెర్రిగులాబీ, తెలుపు, పసుపు రంగుగులాబీ, ఆరంజ్రంగు గులాబీలు.

పొడుగాటి కాడలుగలవి కట్టబడివున్నాయి ఆపిల్స్ రెండు యెరుపు తోపురంగు. పెద్దకమలాలు రెండు. లేచివెళ్లి ట్రే తెచ్చింది విశాల అక్కర్లేదు మేడమ్ బుట్టకూడా మీకే. అన్నది భాగామతి.

విశాల సంతోషించింది. బుట్టబావున్నది రంగువేసిన యీతాకుల బుట్ట వంకెవున్నది.

వెతకబోయిన తీగె కాలికితగిలింది. థాంక్‌గాడ్ బయానా యివ్వాలా? రసీదిస్తారా? అన్నది. పూలు మొహానికానించు కున్నది.

అన్నీ వున్నాయి మేడమ్. అనిలేచి వెళ్ళింది భాగామతి ఇద్దరువనివారినీ ఒక స్త్రీ లాయర్నీ లోపలికి తెచ్చింది.

విశాలకూ చోమని కుర్చీలు చూపి, డ్రింకులు కలిపి తెచ్చింది యెదుటవుంచింది.

"థాంక్స్ మేడమ్!

నిమిషాలమీద రాతకోతలై పోయినై,

నాలుగోవంతు రొక్కం తెచ్చి బల్లమీదుంచింది విశాల రసీదందుకుని మడిచి చేతిసంచీలో భద్రంచేసింది. అంతా లేచారు.

డేట్ ఫిక్స్‌చేసి పూజారిని తెచ్చిపూజచేయించి టెంకాయ కొట్టి గణపతిని పూజించి, ప్రసాదంపంచి విఘ్నేశ్వరుని ఆశీర్వాదంతో పని మొదలెడతాము మేడమ్ వాస్తు శాస్త్ర

ప్రకారం యింటికి యెటుభోర్‌వెల్ వేయాలీ వాస్తు శాస్త్రజ్ఞుడు చూపుతాడు నమస్తే అని లేచింది. అంతా వెళ్ళిపోయారు.

## 4

యెవర్నీ కన్సల్ట్ చేయకుండా మీరే అన్నీ ఫిక్స్ చేయటం బాగా లేదు విశాలా అంతా స్త్రీలే ఆ అమ్మా యీ చిన్నదే మొన్ననే డిగ్రీ అందుకున్నది అనుభవంలేదేమో. నష్టపోతా మేమో నాతో చెపితే మంచి యింజనీర్ని కన్సల్ట్‌చేసి తెచ్చే వాడినే, ఐయానాగూడా యిచ్చావూ అంతడబ్బెక్కడిదీ. అన్నాడుగృహస్తు భోజనం కానిస్తున్నాడు. టేబిల్ మీల్స్. విశాల అన్నీ బల్లమీదుంచి వడ్డన చేస్తూనే తానూ భోజానానికి కూచున్నది.

ఆదేం న్యాయమండీ? 'కంప్లెయింట్ చేస్తూనేవున్నానే మీరు చెవిన వేసుకోరు యే కంప్లెయింటూ వినిపించుకోరను కోండీ బకెట్ యిచ్చి పనిమనిషిని పంపితే, మాటిమాటికి రా వద్దు అన్నారుట యెదురింటివారు ముక్కిమూలిగి ఓబకెట్ నీళ్లిచ్చి గేటు తాళం పెట్టుకున్నదిట.

మీతల్లిగారిని మీరు కన్సల్ట్‌చేసే నన్ను తెచ్చుకున్నారా పోనీ ఆమె చెప్పేది చెవిన వేసుకున్నారా? మీరిద్దరూ వంతా లాడుకుంటే నష్టపోయింది నేనూ మీరిద్దరూ యెవరిఇటుకు వారు మీ మీమాటలు నెగ్గించుకున్నారు మీరేమో మగమహారాజు ఆమెమో యింటికి పెద్దా పురుగెవరంటే నేను పోనీ బాంధవ్యం ఒప్పుకున్నారా అంటే అదీలేదు చేసుకోలేక, లేవలేక యెలాగో రోజులు నెట్టుతుంటే, మీరునవ్వుతూ, నువ్వు శాస్త్రాన్ని ధిక్క

రించావని మాఅమ్మ నిన్ను తీసికెళ్ళలేదు. నువ్వు శాస్త్రీయంగా అన్నీ జరుపుకునివుంటే. తానేవచ్చి తీసికెళ్లేది పాపం! బిడ్డను గని, పదకొండో రోజునించే లేచి. అన్నీ తానే చేసుకుంటుందట తల్లి చేయలేదా? అవ్వ చేయలేదా నాతోమాట మాత్రం అన్నా వుగాదురా యెవరికీ చెప్పకుండా అఘోరించావు? యింటికి పెద్దనుగదా నన్ను సంప్రదించద్దా అనివాపోయింది మాఅమ్మ మానాన్నెమో, తల్లిదేతప్పు, అన్నవుండెగా ముష్టెత్తుకొచ్చి అయినా, తంతు జరిపించలేడా, వేదాలు వల్లెవేస్తూ వుంటాడే అన్నాడు అన్నారండీ మీరు మీరంతా పెద్దలూ సమర్థులూ పరపతిగలవారూ గదూ, చూస్తూవుండి పోయారేం? పోనీ యివాళనిజం చెప్పండి అనర్గళంగా అపద్ధాలెందుకూ అనిదీర్ఘం తీసింది సాంబారూ అన్నం తింటున్నది గృహిణి అయిపోయింది పెరుగు వడ్డించుకున్నది. మళ్లాకంటిన్యూ చేసింది.

యింకమనీయా? కొంచెం కొంచెం దాచుకున్నాను, అది బయానాగా చెల్లించాను, తక్కినది అంచెలుగా తీర్చచ్చుట. ఇప్పుడదో స్కీము వచ్చిందిట కూతురుకి డిగ్రీవచ్చేసింది. పెళ్లిచేసేద్దాము అంటే చెవిన వేసుకున్నారా? నేను చూపిన సంబంధాలు గేలిచేసి వంపేశారు. పిల్లవాడి చదువైపోయింది పిల్లనిస్తామంటున్నారు. పిల్లబావున్నది బి. కామ్, చదివింది. బ్యాంక్‌లో జాబ్ తెచ్చుకున్నది పందొమ్మిదోయేడే, అంటే వినిపించుకున్నారా? అదేం సంబంధం అని నవ్వేశారు మనసులోని మర్మమేమిటీ? గంతకు తగినబొంత సరిపెట్టుకోవాలి అన్నాను చూస్తేవాళ్ళకూ యెగనామం పెట్టేట్టున్నారు. నేను యింటో లేనప్పుడు, నా పెట్టెకెలికి ఆడబ్బు తీసి యెవరికన్నా అప్పుగా యిస్తారని బోర్‌వెల్ మొదలెట్టించాను, నేనే తీర్చ

కుంటా బకెట్ నీళ్లకోసం దేవిరించాలా? అలాఅంటూ భోజనం ముగించి చేయికడుక్కోటానికి వెళ్ళింది విశాల నవ్వుతూ లేచాడు. గృహిస్తు స్పూన్‌తో తింటాడు గనక టవల్‌తో మూతి అద్దుకుంటూ లేచాడు దీనికి చాదస్తం యేర్పడింది వేమనయోగి శాస్త్రాన్ని హేళన చేశాడుగాదా సతివతులు మీరటంచు కొన్ని కూతలు కూసినకొద్దిరోజులకే, శాస్త్రం కూతలూ యెటో పరుగెత్తి పోగా ముండెట్లుమోసెరా? అన్నాడు. పిల్లలుకవిగారు వీడి వల్ల అని విశ్వాసంలేదు. చక్కగా బతికేవున్నాడని తృప్తీలేదు దీనికి. చాదస్తం, చాదస్తం.

## 5

పొద్దున్నే యెనిమిదిగంటలకు రిగ్గింగ్‌మొదలైంది విశాలకు తెలియక. కిటికీ తలుపులు, వాకిళ్ల తలుపులూ మూయలేదు. భాగామతి చెప్పిందిగానీ మెషీన్ శబ్దం వినలేరని చెపున్నదను కున్నది కానిమెషీన్ తవ్వుతూపోయి, పోయి, రాయి తగల గానే దానిని తొలుస్తూ లోపలికి పోతుంటే, సన్నని జాతి దుమ్ము గాలికి వచ్చి యింటినిండా పడింది. తెల్లగా కనిపిస్తే అవ్వా దర్థమైంది విశాలకి తలుపులు మూసి యిల్లుచిమ్మి జాతిదుమ్ము పోగుచేసి యెత్తిప్లాస్టిక్ బుట్టలో పోస్తున్నది కూతురొచ్చింది.

అదేమిటి అమ్మా! అంతదుమ్ము యెక్కడినించి వచ్చి పడిందీ? అనడిగింది.

బోర్‌వెల్ వేస్తున్నారు ఇది జాతిదుమ్ము తలుపులు వేయ టం మరిచిపోయినా నీకు ముందే బాగామతి చెప్పలేదూ?. అంటూనే దుస్తులు మార్చుకుని పళ్లెంలో పెట్టుకు తినివెళ్ళింది

ట్యూటోరియల్ కాలేజీలో కొత్తగా ట్యూటర్‌గా చేరింది అదీ సం తోషం గౌరికి తన స్వంతసంపాదనచూడాలని సంతోషం.

నీళ్లు పోసికడుగుతూ విశాల అనుకున్నది.

తెలియకనేదిగాను ఇతరులు చెపుతున్నా అర్థంగాలేదు. తెలిసీదిగానేమో నాకళ్లు చెప్పినట్టువిన్నాను ఇప్పుడీదుమ్మువడి నట్టీ తిట్లూదూషణలూ, యీ సడింపులూ, గేలిమాటలూ మీద వడితే దులిపేసుకుంటూ తిరిగాను, భరించలేక ఆయనతో చెప్పు కుంటే.

అవన్నీ లెక్కచేయరాదు. అననీ. దానివల్ల నీకు నష్ట మేమిటి? అన్నారుగానీ వాటిని ఆపేమార్గం చూడలేదు. రాజ మార్గం తొక్కనూలేదు.

పదికావస్తుండగా ఓరగా తలుపు తీసిచూసింది. విశాల మట్టీ బురదా యిసకా కలిసినపదార్థం పైకి తన్నుకువస్తున్నది మెషీన్ గిరగిరాతిరుగుతూ తవ్వుతూ లోపలికి పోతూనే వున్నది

ఒకనిలువు లోతు తవ్వెందేమో! అనుకున్నది విశాలని భాగామతి చూసింది. వచ్చిధైర్యంచెప్పింది, నిరుపడుతుంది మేడమ్! యేదో ఊయి అడ్డమున్నది దాన్ని తొలవంగానే నీరు పైకి తన్నుతుంది ఈతడిసినమెత్తని మట్టీ పైకి వచ్చిం దంటే అదేగుర్తు నీటి పుట తాకుతున్నదన్నమాట. తలుపేసు కోండి మేడమ్.

విశాల లోపలికొచ్చింది వంటపూర్తికావచ్చింది. అప్ప డాలూ వడియాలూ వేయించాలి కస్టర్డ్‌పౌడర్‌తో తీపివేయాలి

ఫ్రెండ్సో, చుట్టాలో వస్తున్నారని చెప్పివెళ్లాడు గృహస్తు. యెంతమంది వస్తున్నారో మైసూర్‌బోండాచేసి స్టీల్‌గిన్నెలో ఉంచింది అలాచేస్తూవుండగా గతం సినిమారీలులాగా గుర్తు వచ్చి, కళ్లకు కట్టింది వెనక్కురోజులు పరుగెత్తాయి

పెద్దవాన ఉరుస్తున్నది గృహస్తు చలి అని వణుకుతూ వాటేసుకున్నాడు చెవులు చిల్లులు పడేవురుము వురిమింది కళ్లు మిరుమిట్లుగొలిపే తటిల్లత పరుగెత్తింది. వానఆగటంవల్ల తటిల్లత బాగా మెరిసింది భయం అని వాటేసుకుని, నువ్వంటే నాకు వల్లమాలిన ప్రేమ ప్రియా! అని నవ్వాడు గృహస్తు.

విశాలా నవ్వింది మరిసంఘకట్టుబాటు పాటించలేదేం కొన్ని కష్టాలు తప్పేవి. అన్నది.

తాడుకట్టలేదనా అంటున్నావు ప్రియసీ అతాడు నల్ల బడి తెల్లని శంఖంవంటి నీమెడనల్లబడేస్తుంది అదిలేకపోతేనే నీమెడబాగున్నది అన్నాడు, వాన వెలిసి మళ్లావురుము విని పించింది మళ్లానవ్వి వూగిస్తు అన్నాడు ఆకాకాలా తాషా మర్నాలూ వూదితే నాగుండె ఆగిపోయేది నాదిట్రబుల్‌హార్ట్, అందుకని కాశీ వెళ్లేనాటకం వదస్యంలేకుండా చేశాను నీకోస మేడుస్తు కాశీవెళ్తున్నట్లు నటించటమెందుకూ? ఛీయని నవ్వే

నాకు య్యెదలచింది, నాచేతులోనే పెట్టచ్చుగా మరొకరి ద్వారా అందేయేర్పాటెందుకు? వాళ్లు దాన్ని బిగబట్టటమేమిటి నేను అర్థికయిబ్బందికిలోను గావటమెందుకూ? అని విడిపించు కుని వెళ్ళి వేరేమంచం మీదకూచున్నది.

అదంతా నీమంచికే జరిగింది ప్రియా! వాళ్లట్లాచేయటం వల్లనీ, దూరతీరానికి, ఉద్యోగరీత్యా వెళ్లిన నేను, మరీమంచి దని నీపేర బాంక్‌లో అకౌంట్ ఓపెన్‌చేసి డ్రాఫ్ట్ వం పాను అప్పుడు ని ఖర్చులకు పోను డబ్బుమిగిలిందా లేదా? అన్నా డావలిస్తు-

అలాటి స్వార్థం చూపినవారు నేనున్న చోటికిరావచ్చా? అనికోపం అభినయించింది-

అదీ నీమంచికే. వేరుపడదామని అనే అవసరం నీకు కలగకుండా, నీకింకామంచియిల్లు చూసి అందులో వుంచి నేను ఒచ్చేశానాలేదా? అనినిద్రకు వాలాడు గృహస్తు-

ఇదొక్కటీ చెప్పరూ? అంటున్నది పెద్దమెరుపు మెరిసి మేఘాల నీలిమ చూపిమాయమైంది యెన్నని తెలుసుకుం టావు? నేను నిద్రపోవద్దా? నీకు కుళ్ళుంకలవల్ల నిద్రతేలిపో యింది పడుకో

కుళ్ళుంకగాదు తెలుసుకుందామని వున్నది పిత్రార్జితం సమిష్టి కుటుంబం గదా మీకు పిత్రార్జితం మీద హక్కుండాలి. ఆవిధంగా నాకువుండాలి.

తెలుసుకునేంత గొప్ప విషయం గాదది పోనీ ప్రపం చం రీతి నీతులు తెలుసుకోవాలనుంటే తెలుసుకో అతిట్లా దూషణా, దెప్పటం, దాష్టీకం, లంగదీయాలనీ గుప్పెట్లోపెట్టు కోవాలనీచూడటం భరించలేక తప్పించు కోవాలని, అన్నిటి మీదా హక్కు వదలేసుకున్నానని రాసి సాక్షిసంతకాలు పెట్టించా

ఆస్తిలో భాగాలకోసమే, దావా దత్తులు, తమకు రావాల్సింది వంచియివ్వ యమని యుద్ధం, అటువంటి వన్నీ రెండుతరాల నించీ చూసీచూసీ అసహ్యం పుట్టనే భాగాలు వంచుకోటం తోనే యిల్లూ భూమీ చిన్నవై నై అని ముసుగుత న్నాడు గృహస్తుకొంత అర్థమైనట్టే తోచింది విశాలకి పెద్దవాళ్లు అనుమతించలేదనీ, తప్పులెన్ని ఆపేశారని అబద్ధమాడాడు. అనుకున్నది.

గుర్తువచ్చి టైమ్ చూసింది విశాల పదకొండు అంతా పూర్తి అయింది బల్లతుడిచి యిస్త్రీ టేబుల్ క్లాత్ పరిచింది. పళ్లేలు, గరిటలు గ్లాసులు మంచినీళ్లు కూజాలు అమరుస్తున్నది. కొడుకు రామగోపాల్ వచ్చాడు.

అమ్మా! నేనుపోవాలి. రిగ్గింగ్ యింకాయెంతసేపు పడుతుందిటా నాకు అన్నంపెట్టియి మేమువెళ్లి రిహార్సల్స్ వేయాలి. రాజారావుగారి అమ్మాయి వస్తే పంపేయి. నిన్ను చేసుకోడట అని చెప్పేయి వాళ్లమ్మానాన్నా, పిచ్చిగా మర్యాదలేకుండా, నిన్ను గురించీ నాన్నగార్ని గురించీ యేదో చెప్తున్నారు రమాకి శాస్త్రీయంగా జరిగే పెళ్లేయిష్టం బల్లముందున్నాడు విశాల వడ్డించేసింది.

చాలా బాగున్నాయమ్మ యిన్ని చేశావెందుకూ! యెవరన్నా వస్తున్నారా. ఆఁ గుర్తువచ్చింది నాన్నగారి ఫ్రెండ్ మీనాక్షి సుందరం వస్తున్నది. లోకల్ డెలివరీలో పి. సి. వచ్చింది నాన్నగారి సలహాకావాలిట ఇంకా యేం సలహా! డైవోర్సు శాంక్షన్ చేశారు కోర్టువారు. లాప్రకారం వచ్చింది

ప్రొసీడింగ్స్ గూడా లా ప్రకారం ముగిశాయి. ఆమె హోమియో పరీక్షలు పాసై, ప్రాక్టీస్‌చేసుకుంటున్నది. అంటూనే పెరుగన్నంలోకి వచ్చేశాడు. మీగడా పెరుగన్నం తినేసి పళ్లెం పట్టుకెళ్లిదొడ్లోసింక్‌లోవుంచి చేయికడుక్కువచ్చి టవల్ అందుకున్నాడు.

అమ్మా! నీళ్లు పడ్డట్టున్నాయే. నీదిమంచి ఆలోచనమ్మా ఇంకకావల్సినన్ని నీళ్లు స్నానంచేయచ్చు బూట్లు అందుకుని యెక్కించుకెళ్ళిపోయాడు.

## 6

వడ్డనచేసింది విశాల మీనాక్షీసుందరం, ఆమెభర్త మధుసూదన శర్మ ఆయుర్వేద భిషక్ వారిద్దరి మంచికోరేమిత్రుడు లాయరు విజయరాఘవరావూ బల్లముందున్నారు విశాల భర్త వారికెదురుగావున్నాడు. అతిథులు నవ్వుతూ వాళ్లనివాళ్ళే పరిచయంచేసుకున్నారు. భోజనం చేస్తున్నంత సేపూ పదార్థాలు మెచ్చుతూ రెండోమారూ మూడోమారూ సర్వ్‌చేసుకున్నారు.

విశాలా! మీకు విందు యివ్వటం బాగాచేతనౌను అన్నీ అందుబాటులో వుంచారు. అన్నీరుచిగా వేడిగా వున్నాయి. అతిగా కాకుండా మితంగా చేశారు. అని మెచ్చింది మీనాక్షి.

ఆవిడ పతియే వ్రతముగా గలది. పతిని మెప్పించాలనే ఆశయం గలది శాంతమూ గంభీరతా ఆవిడ సొమ్ములు, అన్నాడు మధుసూదనశర్మ.

భోజనం ముగియంగానే మీనాక్షీ, మధుసూదనం మేడ మీది కెళ్లారు. లాయరు వెళ్లి డ్రాయింగ్‌రూమ్‌లో కూచున్నాడు.

విశాల అన్నీ సర్దిబల్లతుడుస్తుండగా, వాళ్ళంతా డ్రాయింగ్‌రూమ్‌లో కూచుని చర్చించుకున్నారు. మెషీన్ చప్పుడు. విశాలకేమీ వినపడలేదు.

కొద్దిసేపటికి వాళ్ళుముగ్గురూవచ్చి, థాంక్స్ చెప్పి గుడ్‌బై చెప్పి వెళ్ళిపోయారు.

గృహస్తు లోపలికివచ్చి నవ్వుతూ చూశాడు,

వాళ్ళిద్దరూ విడాకులు పొందారని విన్నానే. మళ్లా మీటయారెందుకూ? మేడయెక్కారెందుకూ? విడిపోయారుగా. అన్నది నవ్వుతూ

మధుసూదనం వస్తేవస్తాడుగానీ, లా ప్రకారం ఆమెనేమీ చేయలేడు ఆమెదయలచి యిస్తే తీసుకోవాలంతే కొడుకుల చదువాయనే చూడాలి. కూతురు పెళ్లిఖర్చులామెభరి స్తుంది. ఆమె ప్రాక్టీసే పెద్దది. నేనూ, లాయరూసాక్షులం ఆమె కొనుక్కున్న యిల్లు, ఆమెకూతురుకే చెందుతుంది ఆవిధంగా కూతురుస్తోమతగలది అవుతుంది యెప్పుడన్నా చూడాలని వుంటేయిక్కడికేరావాలిద్దరూ చంపుతాడేమో? అనినవ్వుతుంది మీనాక్షి, అందుకేనేను యిలా యేర్పాటు చేశాను అని నవ్వుతున్నాడు పాంటుజేబుల్లోచేతులున్నాయి బల్లతుడవటమైంది.

మేడమ్! అని భాగామతి కేకవేసింది.

విశాతలుపు తీసివెళ్ళిచూస్తే నీళ్లుతన్నితన్ని పైకివచ్చి నేలంతా తడుపుతున్నాయి

చూశారా మేడమ్! నేను ప్రామిస్‌చేసినట్టే నీళ్లుపడ్డాయి అని సంతోషంగా నవ్వుతూ అన్నది వాచీ చూసుకున్నది సరీగ్గా పన్నెండు అయింది

ఆనీళ్ళుపైకి తన్నినచ్చినట్టే, సత్యమంతా రాళ్లుఅనే అబద్ధాలను నెట్టుకుంటూ పైకి వచ్చింది-

విశాలకి గృహస్తే పథకం వేసి ముఖ్యమైనది యెగ్గొట్టినట్టు సత్యంమీద గట్టింది గ్రేట్‌స్కీమర్ తాను లాప్రకారం యేవిధమైనచర్యా తీసుకోలేనిస్థితిలో వుంచాడు తనను గృహస్తె అధికారి తాను సింప్లీ గృహిణి.

మేడమ్! యివాళమూతబిగించి వెళ్లిపోతాము రేపువచ్చి అన్నీక్లీన్ చేసి, గొట్టాలు వేసి, టాంకులోకి నీరుయెక్కేట్టు చేస్తాము తర్వాత దానికి గూడూ కట్టిస్తాము. థాంక్ మేడమ్! నన్ను నమ్మి కమీషన్‌యిచ్చారు ఆడది అని అనుమానించలేదు. మీరుంచిన నమ్మకంవల్లే నాకు మరో రెండు కమీషన్లు అందాయి. అని నమస్కారం చేసి భోజనానికి వెళ్ళిపోయింది భాగామతి.

కూలీలు దణ్ణం పెట్టారు,

మళ్లా వచ్చిమెషీన్ తోలుకెళ్లాం మేడమ్, అని వెళ్లిపోయారు.

(•)